


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర **రాజముద్ర**

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శనివారం | 16.08.2025 | సంపుటి : 2 | సంచిక :194 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Saturday | 16.08.2025 | volume : 2 | Issue : 194 | Pages : 8 | Cost : 2/- |



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..


## దేశానికి కవచంలా
# సుదర్శన చక్రం

- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గుణపాఠం
- యువతకు "పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన"
- దీపావళి నుంచి జీఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి ప్రసంగించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15 :** రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు.

04







## సంక్షేమానికి కేరాఫ్
# కాంగ్రెస్ పాలన

**ఆలోచనలో స్పష్టత - అమలులో పారదర్శకత**

- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ
- 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణ మాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడులతో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పాలనే అని, దీనికి చరిత్రే సాక్ష్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ, తెలంగాణను 20 నెలల్లోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టామని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత, అమలులో పారదర్శకత ఉందని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

02

### నీటి వాటాల విషయంలో
## రాజీలేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పలకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం

## రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

03



## రాహుల్‌కు కనీస
# అవగాహన లేదు

- ఓట్ల చోరీ జరిగితే బీజేపీ సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

03

ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు.





దొంగ ఓట్లపై రాహుల్
## రాజీలేని పోరాటం

గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్

03



### మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల
## గుట్టు రట్టు

ఆంధ్రాకు చెందిన తల్లీకొడుకుల అరెస్ట్

03

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన
# నాయకుడు కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కేటీఆర్

03



శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు.



## ఇవాళ, రేపు భారీ నుంచి
# అతిభారీ వర్షసూచన

### పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక


అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే వీలుందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది.

03

### జమ్మూ 'క్లౌడ్ బరస్ట్..
## 60కి చేరిన మరణాలు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

04





# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

## రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.



# హామీల అమలుతో పాటు సంక్షేమం

- ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల సాయం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ
- సిద్దిపేటలో జెండా ఆవిష్కరణ సభలో మంత్రి పొన్నం

**సిద్దిపేట, ఆగస్ట్ 15 :** ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర పక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకంటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు- చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తండ్రిని కలిసేందుకు కుటుంబ సభ్యులతో వెళ్లిన ఎమ్మెల్సీ కవిత



**గజ్వేల్, ఆగస్ట్ 15 :** తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు- కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ-లో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు- తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు- సమాచారం. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీ-వల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు- అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు- అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీ-ఆర్‌లు అంటీ-ముట్టనట్లు-గా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ఆలోచనలో స్పష్టత - అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ
- 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణ మాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడులతో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పాలనే అని, దీనికి చరిత్రే సాక్ష్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ, తెలంగాణను 20 నెలల్లోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టామని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత, అమలులో పారదర్శకత ఉందని అన్నారు. అందరినీ కలుపుకుని అద్భుతాలు సాధించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తమ పాలన అనుసరిస్తోందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరవీరులకు నివాళులర్పించి, భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకి శిరస్సు వంచి నమ-స్కరిస్తున్నా. గాంధీజీ నేతృత్వంలోని భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసను ఆయుధంగా చేసుకుని మహా సంగ్రామాన్ని గెలిచి, ప్రపంచానికి కొత్త పోరాట మార్గాన్ని పరిచయం చేశారు. మహాత్ముడి సారథ్యంలో బ్రిటిష్ శాసనాన్ని అణిచివేశాం. అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనకు బలమైన పునాదులు వేశారు," అన్నారు. "ఆయన ప్రసంగం కోట్లాది మంది భారతీయులకు ఆశ నూరిపోసింది. మాటలకే కాదు, కార్యాచరణకు కూడా శ్రీకారం చుట్టారు. లౌకికత, సామ్యవాదం, గణతంత్ర విలువలతో కూడిన బలమైన దేశాన్ని నిర్మించారు. వ్యవసాయం, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో పంచ వర్ష ప్రణాళికల ద్వారా భారత్‌ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారు. ఆ స్ఫూర్తితోనే మేము తెలంగాణను ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే లక్ష్యంతో పాలన కొనసాగిస్తున్నాం," అన్నారు. 2023 డిసెంబర్ 7న అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్య పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా విధానాలు రూపొందించామని చెప్పారు.

### ఆహార భద్రత - సన్న బియ్యం

పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా 3.10 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని, దీని కోసం రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. "ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు, పేదల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే కార్యక్రమం" అన్నారు. జూలై 14 నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని తెలిపారు.

### రైతులకు రుణ మాఫీ

2022 మే 6న వరంగల్ వేదికగా రైతులకు రూ.2 లక్షల వరకు రు-ణమాఫీ చేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామని, ఇప్పటివరకు 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణాలను మాఫీ చేశామని పేర్కొన్నారు. ఎకరాకు రూ.12,000 పెట్టుబడి సాయాన్ని "ఇందిరమ్మ రైతు భరోసా" కింద అందిస్తున్నామని వివరించారు. 7,178 కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను కొనుగోలు చేశామని, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. 29 లక్షల పంప్ సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సంస్థలకు రూ.16,691 కోట్ల సబ్సిడీ చెల్లించామని తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్లు - బీసీలకు రిజర్వేషన్లు

ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నామని వివరించారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ బిల్లులను ఆమోదించిందని తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించామని తెలిపారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 4న "తెలంగాణ సోషల్ జస్టిస్ డే"గా నిర్వహించనున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ప్రయోజన పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచామని, ఉస్మానియా ఆసుపత్రికి రూ.2,700 కోట్లతో కొత్త భవన సముదాయం నిర్మిస్తున్నామని చెప్పారు. వైద్య రంగంలో రూ.16,521 కోట్లు వెచ్చించామని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రూ.6,790 కోట్లు ఆదా అయ్యాయని తెలిపారు. 200 కోట్ల 'జీరో టికెట్లు' ముద్రించడం ఈ పథకం విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత దశాబ్దంలో యువతను మత్తుకు అలవాటు చేయాలనే కుట్రలు జరిగాయని ఆరోపించి, వాటిని ఛేదించామని అన్నారు. డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత 20 నెలల్లో సుమారు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు.

# నీటి వాటాల విషయంలో రాజీలేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం



**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు. సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.



# రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి హాజరు

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు- పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# కన్నకొడుకును చంపిన తల్లి

## వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దుశ్చర్య

**మెదక్, ఆగస్ట్ 15 :** మెదక్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని 25 ఏళ్ళ కన్న కొడుకుని తల్లి చంపేసింది. హత్యకు ప్రియుడు సైతం సహకరించారు. 9 నెలల తర్వాత అహ్మద్ పాషా (25) హత్య కేసును పోలీసులు ఛేదించారు. తూప్రాన్ (మం) వెంకటాయపల్లిలో ఘటన చోటు చేసుకుంది. యువకుడి మృతిపై ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో 9 నెలలుగా విషయం బయటపడలేదు. పోలీసులు వివిధ చోట్ల మృతుడి పోస్టర్లు అంటించడంతో ఓ వ్యక్తి గుర్తుపట్టి పోలీసులకు వివరాలు అందించారు. ఆ వ్యక్తి వివరాల ఆధారంగా తల్లిని విచారించగా బాగోతం బయటపడింది. పోలీసుల కథనం ప్రకారం.. గతేడాది నవంబర్ 23న తూప్రాన్ పరిధిలోని హల్దీ వాగులో ఓ వక్తి శవం బయటపడింది. ఎవరో మర్డర్ చేసినట్లు- అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కేసు నమోదు చేసి ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మృతుడికి సంబంధించిన ఫొటోలు వైరల్ చేశారు. పోలీసులకు కొన్ని సాంకేతిక ఆధారాలు దొరికాయి. వెంకటాయపల్లికి చెందిన 25 ఏళ్ల అహ్మద్ పాషాగా గుర్తించారు. ఎవరు చంపారు అనే కోణంగా దర్యాప్తు చేశారు. దీంతో షాకింగ్ విషయం బయటకు వచ్చింది. అహ్మద్ తల్లి రెహానా(48) చంపినట్లు తేలింది. ఆమె భర్త చిన్నప్పుడే చనిపోవడంతో.. భిక్షపతి (55) అనే వ్యక్తితో 15 ఏళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగించింది. ఈ విషయంలో తల్లి కొడుకుల మధ్య తరచూ గొడవలు చోటు- చేసుకునేవి. దీంతో ఆ తల్లి కొడుకు గొంతును తాడుతో బిగించి చంపేసింది. ప్రియుడితో కలిసి ఆ మృతదేహాన్ని వాగులో పారేసింది.

# హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర

- పెట్టుబడుల కోసం తిరుగుతూ.. సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

- ఓట్ల చోరీ జరిగితే బీజేపీ సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు– వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు– గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ–లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.



## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

### గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ– అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు– ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్య్రం రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్య–ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్య్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మార్పు ఊహాగానాలు మాత్రమే

### ప్రచారాలను తిప్పికొట్టిన పైలట్ రోహిత్ రెడ్డి


**వికారాబాద్, ఆగస్ట్ 15 :** పార్టీ మార్పుపై మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్లారిటీ– ఇచ్చారు. తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లను నమ్మొద్దంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న వార్తలను ఖండించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తనపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గువ్వల బాలరాజును తానే పంపించానని మరికొందరి ఎమ్మెల్యేలను బీజేపీలోకి తీసుకెళ్తానన్నది అవాస్తవమన్నారు. బీజేపీ తనపై ఎన్ని కుట్రలు చేసిన వారికి లొంగలేదని స్పష్టం చేశారు. సొంత లాభంకన్న తాండురు అభివృద్ధి ముఖ్యమన్నారు. బీఆర్ఎస్‌లో సైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు– తెలిపారు. ఇటీవల అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఆ షాక్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తేరుకోక ముందే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటు–న్నట్లు–గా వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి.

## కాంగ్రెస్‌లో చేరిన రంగారెడ్డి బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు– 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బి ఆర్ ఎస్ పార్టీ కీ చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు– సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు– ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

## గాంధీలది త్యాగాల చరిత్ర

### బిజెపికి అలాంటి చరిత్ర లేదు : జగ్గారెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** స్వాతంత్య్ర ఉద్యమం సమయంలో బిజెపి పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్వికులను అడిగితే వాస్తవాలు ఏమిటో చెబుతారని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాల గురించి తెలియని బిజెపి నాయకులు త్యాగాల కుటుంబంపై నిందలు వేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపి నేతలకు వారసత్వం గురించి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్‌లోని బ్రాహ్మణ కుటు–ంబానికి చెందిన వారన్నారు. సోనియా, రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బిజెపి నేతల్లో ఎవరికైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు గతంలో సోనియా గాంధీని ప్రధానిని చేయాలన్న భావనతో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సోనియా గాంధీ ఆ పదవిని తీసుకోకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను నియమించారన్నారు. త్యాగాల గురించి మీకు తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే కొట్లాడుతానని జగ్గారెడ్డ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.



## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టు రట్టు

### ఆంధ్రాకు చెందిన తల్లీకొడుకుల అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాల గుట్టు రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు– పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ– కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

### 25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**వరంగల్, ఆగస్ట్ 15 :** రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికి ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు– ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు . క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. లారీ క్యాబిన్లో లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. జెసిబి సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది.

## డిజిపి జింతేందర్‌కు మాతృ వియోగం

**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** రాష్ట్ర డీజీపీ జితేందర్‌కు మాతృవి యోగం కలిగింది. జితేందర్ తల్లి కృష్ణ గోయల్(85) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కృష్ణ గోయల్.. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. శనివారం ఉదయం మహాప్రస్థానంలో డీజీపీ తల్లి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కృష్ణ గోయల్ మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సంతాపం ప్రకటించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ మాతృమూర్తి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. జితేందర్ కుటు–ంబానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబస భ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్ట్ 15 :** శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు–న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు.

### ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా..

మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ–ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ–లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ– అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

## జీఎస్టీ మోసం కేసులో అంబికా స్టీల్ మేనేజింగ్ పార్టనర్ అరెస్టు

**హైదరాబాద్:** జీఎస్టీ మోసం కేసులో అంబికా స్టీల్ మేనేజ్‌మెంట్ పార్టనర్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సరుకుల వాస్తవ రవాణా లేకుండా ఈ–వే బిల్లులు సృష్టించినట్టు నిర్ధరణ అయింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు జారీ చేసి తప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్టు గుర్తించారు. ఈమేరకు రాష్ట్ర జీఎస్టీ అధికారుల ఫిర్యాదుతో ఈ ఏడాది జులై 30న అంబికా స్టీల్ మేనేజింగ్ పార్టనర్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. గోవాకు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## సాగర్ ఎడమ కాల్వలో కారు బోల్తా

### ప్రాణాలతో బయటపడ్డ డ్రైవర్

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు వద్ద ఓ కారు అదుపుతప్పి సాగర్ ఎడమ కాల్వలో బోల్తాపడింది. నేరేడుచర్ల నుంచి కల్లూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు బాధితులు తెలిపారు. గమనించిన స్థానికులు ట్రాక్టర్ సాయంతో కారును బయటకు తీశారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ ప్రాణాలతో బయటపడగా.. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు



## ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షసూచన

**హైదరాబాద్:** అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే వీలుందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంటూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణశాఖ వెల్లడించింది.

# ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!



క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపో యాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది.

వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిథిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిథిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది.

ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

# రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

- మిషన్ సుదర్శన్ చక్ర ప్రకటన
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గుణపాఠం
- యువతకు "పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన"
- దీపావళి నుంచి జీఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి ప్రసంగించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15 :** రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ, కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రకోట వేదికగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్, జీఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక అంశాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండుగ అని, గత 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శకంగా నిలుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించి, రాజ్‌ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ప్రధాని ప్రసంగంలో మాట్లాడుతూ, "ఇది సమైక్యతతో దేశం ఉప్పొంగే సమయం. కోట్లాది మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం లభించింది. రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువ లేనివి. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శిం చిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నాం. మన సైనికులు ఊహకందని రీతిలో శత్రువులను దెబ్బతీశారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం," అని పేర్కొన్నారు.

## మిషన్ సుదర్శన్ చక్ర ప్రకటన

ప్రతి పౌరుడు మిషన్ సుదర్శన్ చక్ర కింద సురక్షితంగా ఉంటాడన్న భరోసాను ప్రధాని ఇచ్చారు. మహాభారతంలోని శ్రీకృష్ణుని స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని కీలక మౌలిక వసతులను రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక అభివృద్ధి వల్ల విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించామన్నారు. 2008 ముంబయి దాడులు, సమగ్ర భద్రతా ప్రణాళిక అవసరా న్ని రుజువు చేశాయన్నారు. దేశంపై దాడులు జరిగాక స్పందించకుండా, ముందుగానే సంసిద్ధంగా ఉండాలన్నారు. పదేళ్ల క్రితం దేశం రక్షణ రంగంలో స్వయం సమృద్ధిపై దృష్టిపెట్టిందని, ఇప్పుడు దాని ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. ప్రసంగం అనంతరం ప్రధానమంత్రి బాలలతో కలుసుకున్నారు. సుదర్శన్ చక్రం బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా అభివృద్ధి చేయనున్నారు. ఇందులో అత్యాధునిక నిఘా, సైబర్ రక్షణ, కీలక ప్రదేశాల భద్రత వంటి అంశాలు ఉంటాయి. ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేట్ కంపెనీలు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి. ఇది "ఆత్మనిర్భర్ భారత్"కు దోహదపడేలా రూపొందిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ మరియు హైబ్రిడ్ యుద్ధ వ్యూహాలు, వెన్నుపోటు విధానాల నేపథ్యంలో ఈ ప్రకటన జరగడం గమనార్హం.

## యువత కోసం ప్రత్యేక పథకం:

దేశ యువత కోసం రూ. లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించామన్నారు. దీనికి లిలిప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనలిలి అనే పేరు పెట్టారు. ప్రైవేట్ కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు నెలకు రూ.15,000ను ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు.

## జీఎస్టీ సవరణలు

జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నామన్నారు. దీపావళి కానుకగా సామాన్యులకు ఉపయోగపడే కొత్త తరం సంస్కరణలు అమలు చేస్తామని చెప్పారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ స్వయం సమృద్ధి దిశగా సాగుతోందన్నారు. తిండిగింజలకోసం బాధపడిన దేశం, నేడు ప్రపంచానికి ఆహారం ఎగుమతి చేస్తోందన్నారు. ప్రతి రంగంలోనూ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. "స్వయం సమృద్ధి అనేది డాలర్లు, పౌండ్లు కాదు. అది సమున్నతంగా నిలబడటమే. ఎగుమతులు, దిగుమతులు, ఆదాయ-వ్యయాలే కాదు, మానవ స్వాభిమానమే స్వయం సమృద్ధి. మేక్ ఇన్ ఇండియా ఆపరేషన్ సిందూర్ ద్వారా నిజమైందని," మోదీ పేర్కొన్నారు.

## భవిష్యత్ దిశగా భారత్

భారత్ రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో మాన్యుఫాక్చరింగ్ చేపడుతోంది. ప్రపంచం భారత్‌ను గుర్తిస్తోంది. టెక్నాలజీ కోసమో, సహాయం కోసమో భారత్ మిగతా ప్రపంచాన్ని అభ్యర్థించాల్సిన అవసరం లేదు.సెమీకండక్టర్ల తయారీ సహా అనేక రంగాల్లో దేశం స్వయం సమర్థత సాధిస్తోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి అవసరం తెలుసుకున్నామని, త్వరలో లిలిమేడ్ ఇన్ ఇండియా చిప్స్ ప్రపంచ మార్కెట్లోకి వస్తాయని ప్రధాని వివరించారు.

# జమ్మూ 'క్లౌడ్ బరస్ట్' ఘటనలో 60కి చేరిన మరణాలు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**శ్రీనగర్, ఆగస్ట్ 15 :** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుందని, మరో 100 మందికి గాయాలైనట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ఓ భాజపా నేత తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతో పాటు దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు.

# స్వాతంత్ర్య వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15 :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటం పై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదర భావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

# రెండేళ్ల పాలనలో అప్పులు.. పన్నులు

## రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట, ఆగస్ట్ 15 :** మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షురు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.



# భాజపాలో చేరిన సినీ నటి కస్తూరి

**చెన్నై:** సినీనటి కస్తూరి భాజపాలో చేరారు. భాజపా తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సమక్షంలో ఆమె కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కస్తూరితో పాటు నామిస్ సౌత్ క్వీన్ ఇండియా అధ్యక్షురాలు, నమిత మారిముత్తులను ఆయన భాజపాలోకి సాదరంగా ఆహ్వానించారు. సామాజిక కార్యకర్త, నటి కస్తూరి, నమిత మారిముత్తు నేటి నుంచి అధికారింగా తమ రాజకీయ ప్రయాణంలో చేరడం స్వాగతించదగిన పరిణామమని నైనార్ నాగేంద్రన్ తెలిపారు.



ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎండి ఎజాస్

## రెపరెపలాడిని

# మువ్వన్నెల జెండా

**79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఆయా పార్టీల కార్యాలయాల్లో రాజకీయ ప్రముఖులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వివరించారు.**





వలిగొండ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం



ఆలేరు తెలంగాణ భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల జెండా కార్యక్రమము.



భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ఆలేరులో ప్రేమ సేవా సధనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జెండావిస్కరణ కార్యక్రమం.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ పోలీసు అధికారులు అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు .సిబ్బంది అందరూ బాగా పని చేసి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలి అని,కలిసి కట్టుగా పని చేయాలని,ఇతర శాఖలతో సమన్వయంగా ఉండాలని ఎస్పి తెలిపినారు



ఆలేరు వ్యవసాయ మార్కెట్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

# దీపావళికి జీఎస్టీ బొనాంజా.. ఇక రెండు శ్లాబు రేట్లే



నిత్యం వాడే ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు తగిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. దీపావళి నాటికి రేట్లు తగ్గించి పండగ ఆనందాన్ని రెట్టింపు చేస్తామని చెప్పారు. ప్రధాని మోదీ ప్రకటన వెలువడిన వెంటనే ఆర్థిక మంత్రిత్వ శాఖ జీఎస్టీ గురించి కీలక ప్రకటన చేసింది. జీఎస్టీలో ఇకపై రెండు శ్లాబులే ఉండబోతున్నాయని వెల్లడించింది. కొన్ని ఉత్పత్తులకు మాత్రమే ప్రత్యేక రేట్లు వర్తిస్తాయని తెలిపింది. ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం జీఎస్టీ శ్లాబులు ఉన్నాయి. గడిచిన ఎనిమిదేళ్లలో జీఎస్టీ విషయంలో తమ ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్రాలతో చర్చించి తదుపరి దశ సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. దీనివల్ల పన్ను భారం తగ్గనుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సామాన్య పౌరులకు ఉపశమనం కలుగుతుందని చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కూడా ప్రయోజనం పొందుతాయని పేర్కొన్నారు. నిత్యం వినియోగించే వస్తువుల ధరలు తగ్గడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్ఠమవుతుందన్నారు. ఏ విధంగా ఊరట కల్పించేంది మోదీ వెల్లడించన ప్పటికీ కాసేపటికే ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.

**జీఎస్టీలో తదుపరి దశ సంస్కరణలు**

'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో మరిన్ని సంస్కరణలను ప్రతిపాదిస్తోందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. నిర్మాణాత్మక సంస్కరణలు, పన్ను రేట్ల హేతుబద్ధీకరణ, జీవన వ్యయాలు తగ్గింపు వంటి మూడు స్తంభాలపై ఈ బ్లూప్రింట్ రూపొందించినట్లు తెలిపింది. సాధారణ ప్రజలు వాడే వస్తువుల ధరలు తగ్గించే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మంత్రులతో కూడిన మంత్రుల బృందాన్ని జీఎస్టీ కౌన్సిల్ ఏర్పాటు చేసిందని తెలిపింది. ఇందులో స్టాండర్డ్, మెరిట్ వంటి రెండు రేట్లు మాత్రమే ఉంటాయని పేర్కొంది.






# బీఎస్ఎన్ఎల్‌నుంచి యాంటీ స్పామ్ సదుపాయంతో ఇ-సిమ్

ప్రభుత్వరంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ స్పామ్ సందేశాలు, స్మిషింగ్ మోసాల నుంచి రక్షణ కల్పించేందుకు కొత్త సదు-పాయాన్ని ప్రారంభించింది. తమ వినియోగదారుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇ-సిమ్‌ను ప్రవేశపెట్టింది. ఈ సేవలు తొలుత తమిళనాడులో ప్రారంభించింది. త్వరలో దేశవ్యాప్తంగా ఈ సేవను విస్తరించనుంది. దీంతో పాటు దిల్లీలో 4జీ సర్వీసును కూడా ప్రారంభించింది. డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా ఆధునిక, సురక్షితమైన కనెక్టివిటీ అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జే రవి తెలిపారు. రెండు నంబర్లు ఒకే డివైజ్‌లో వినియోగించుకోవచ్చని, సంప్రదాయ సిమ్‌తో పోలిస్తే ఇది మెరుగైన భద్రతను అందిస్తుందని చెప్పారు. బ్యాంకు, ఇతర సున్నితమైన వివరాలు, డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తస్కరించే ప్రయత్నాలను ఇది అడ్డుకుంటుంది. తన్లా ప్లాట్‌ఫాం అభివృద్ధి చేసిన ఈ సాంకేతికత నేరుగా నెట్‌వర్క్ నుంచే పనిచేస్తుంది. వినియోగదారులు ఎలాంటి అదనపు యాప్ ఇన్‌స్టాల్ చేయకుండా, డివైజ్ సెట్టింగ్స్ మార్చాల్సిన అవసరం లేకుండా రక్షణ పొందవచ్చు.

**యాక్టివేషన్ ఇలా..**


- ఇ-సిమ్ చెల్లుబాటయ్యే ఫోన్‌లు ఉన్న కస్టమర్లు గుర్తింపు పత్రాలతో సమీప బీఎస్ఎన్ఎల్‌ను సెంటర్‌ను సందర్శించాలి.
- అక్కడ డిజిటల్ వెరిఫికేషన్ చేసి, ఒక్కసారి మాత్రమే వినియోగించే విధంగా సురక్షిత క్యూఆర్ కోడ్‌ను ఇస్తారు.
- దీని ద్వారా ఇ-సిమ్ ప్రొఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- కొత్త వినియోగదారులతో పాటు ఫిజికల్ సిమ్ నుంచి ఇ-సిమ్‌కి మారాలనుకునే వారికి కూడా ఈ సేవ అందుబాటులో ఉంటుంది.





# గౌతమ్ గంభీర్ ఎంతో ప్రోత్సహించాడు : కరుణ్ నాయర్

ఇంగ్లాండ్ టూర్ సందర్భంగా టీమ్‌ఇండియా కోచ్.. గౌతమ్ గంభీర్ తమకు చక్కని ప్రోత్సాహం అందించాడని కరుణ్ నాయర్ వివరించాడు. తెందూల్కర్-అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా అయిదు టెస్టు మ్యాచుల్లో తలపడ్డాయి. ఈ సిరీస్‌ను ఇరు జట్లు 2-2తో సమం చేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్వల్ప వ్యవధిలోనే ఒకరి తర్వాత మరొకరు టెస్ట్ క్రికెట్‌కు తమ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. శుభ్‌మన్ గిల్ జట్టు సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. అంతకుముందు టీమ్‌ఇండియా స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3-0 తేడాతో టెస్ట్‌సిరీస్‌ను కోల్పోయింది. అలాగే, ఆస్ట్రేలియాలో బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో 1-3 తేడాతో పరాజయం పాలైంది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో టీమ్‌ఇండియా ఇంగ్లాండ్ టూర్‌లో టెస్ట్ సిరీస్‌ను 2-2తో సమం చేసుకుంది. 'ఈ టూర్‌లో జట్టుగా మేమంతా విజయం సాధించడమే మా లక్ష్యం. టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ మొదటి రోజు నుంచే మాకు చాలా ప్రోత్సాహాన్నిస్తూ, మద్దతుగా నిలిచాడు. ఇదే నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ సిరీస్‌లో రాణించడానికి ఇదే నాకు తోడ్పడింది' అని కరుణ్ నాయర్ అన్నాడు. దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత టీమ్‌ఇండియాలోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్ ఈ సిరీస్‌లో నాలుగు మ్యాచుల్లో ఆడాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో 25.62 యావరేజ్, 52.56 స్ట్రైక్‌రేట్‌తో 205 పరుగులు చేశాడు. ఇందులో కేవలం ఒక హాఫ్ సెంచరీ మాత్రమే ఉంది. ఓవల్ వేదికగా జరిగిన అయిదో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 109 బంతులు ఎదుర్కొని, ఎనిమిది ఫోర్లతో.. 57 పరుగులు చేశాడు. ఈ స్కోరే.. అతడికి ఈ సిరీస్‌లో వ్యక్తిగత అత్యధికం కావడం గమనార్హం. దేశవాళీల్లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించినప్పటికీ, ఇంగ్లాండ్ టూర్‌లో మాత్రం చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్‌లు ఆడలేకపోయాడు. తనకు లభించిన ప్రారంభాలను పెద్ద స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యాడు.




# నేను ఆ హ్యాట్రిక్ గురించి ఎక్కువగా మాట్లాడను : ఇర్ఫాన్ పఠాన్

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ 2006లో కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఓవర్లోనే హ్యాట్రిక్ సాధించాడు. అప్పట్లో ఈ ఫీట్ సంచలనంగా నిలిచింది. క్రికెట్ అభిమానులు ఇప్పటికీ ఆ ప్రదర్శన గురించి మాట్లాడుకుంటారు. అయితే తన కెరీర్‌లో తాను మరిచిపోలేని ఘటన మాత్రం అది కాదని ఇర్ఫాన్ వివరించాడు. అద్భుతంగా స్వింగైన బంతులతో తాను సల్మాన్ బట్, యూనస్ ఖాన్, మహ్మద్ యూసుఫ్‌ను ఔట్ చేయడం అభిమానులను విస్మయానికి గురిచేసి ఉంటుందని, అతడు విశ్లేషించాడు. టీమ్‌ఇండియా విజయం సాధించిన ఇతర మ్యాచుల్లో.. తాను చేసిన ప్రదర్శనలే తనకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చాయని అతడు వివరించాడు. 'పాకిస్థాన్ మీద సాధించిన ఆ హ్యాట్రిక్ నా ఫేవరెట్ కాదు. అందుకే నేను దాని గురించి మరీ ఎక్కువగా మాట్లాడను. దానికి బదులుగా నేను 2007లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ గురించి చాలా ఆనందంగా చెబుతాను. అలాగే నాకు 19 సంవత్సరాల వయసున్నప్పుడు 2004లో పాకిస్థాన్‌లో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసుకున్నాను. ఆ ప్రదర్శన ఇప్పటికీ నాకు గుర్తుంది. ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా పెర్త్ టెస్ట్‌లో.. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాను. ఆ మ్యాచ్ గురించి కూడా నేను ఆనందంగా చెబుతాను. ఎందుకంటే మేం ఆ మ్యాచ్‌లో గెలిచాం కాబట్టి' అని ఇర్ఫాన్ పఠాన్ వివరించాడు. 'గెలిచిన మ్యాచ్‌లో మన ప్రదర్శన అద్భుతంగా ఉంటే.. దాని గురించి మాట్లాడటానికి ఆనందంగా ఉంటుంది. కానీ, నేను హ్యాట్రిక్ సాధించిన మ్యాచ్‌లో మేం విజయం సాధించలేకపోయాం. నేను సంధించిన ఆ బంతులు మాత్రం అద్భుతంగా స్వింగ్ అయ్యాయి. అందుకే అవి అభిమానులకు అంతగా నచ్చి ఉంటాయి' అని పఠాన్ అన్నాడు.

# వారిద్దరూ జట్టులో ఉండాల్సిందే.. అది గిల్‌కే మంచిది : రైనా

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డేల భవితవ్యంపై ఎటూ తేలడం లేదు. వారిని జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది బీసీసీఐ స్పష్టత ఇవ్వడం లేదు. స్టార్లను పక్కన పెట్టేందుకే మొగ్గు చూపిస్తుందనే వాదనలూ ఉన్నాయి. వచ్చే వన్డే ప్రపంచకప్‌లో ఆడి అప్పుడు రిటైర్‌మెంట్ తీసుకుంటారని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఇప్పటికే టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వారిద్దరూ వన్డేల్లో కొనసాగినంత కాలం ఆడించాలని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తెలిపాడు. అప్పుడే భారత జట్టు వన్డే సెటప్‌లో కుదురుకోవడానికి కుర్రాళ్లకు కాస్త సమయం లభిస్తుందని పేర్కొన్నాడు. "రోహిత్, విరాట్ కోహ్లీ అనుభవం జట్టుకు చాలా ముఖ్యం. జూనియర్లతో కలిసి సీనియర్లు తమ అనుభవాలను పంచుకోవాల్సిన అవసరం ఉంది. శుభ్‌మన్ గిల్ అద్భుతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అతడికి విరాట్, రోహిత్ వంటి ప్లేయర్ల మద్దతు అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించారు. వరల్డ్ కప్‌లను సొంతం చేసుకున్న జట్టులో సభ్యులు. విరాట్ ఇటీవలే ఐపీఎల్ టైటిల్‌నూ దక్కించుకున్నాడు. అందుకే, ఇలాంటి క్రికెటర్లు డ్రెస్సింగ్‌రూమ్‌లో కొత్త కుర్రాళ్లతో కలిసి ఉండాలి" అని రైనా వెల్లడించాడు.



**సిరాజ్ ఉండాల్సిందే..**

"మహ్మద్ సిరాజ్ అన్ని ఫార్మాట్లలో ఆడగలిగే సత్తా ఉన్న క్రికెటర్. అందుకే, మూడు ఫార్మాట్లలోనూ సిరాజ్‌కు చోటు ఇవ్వాలి. టెస్టుల్లోనే కాకుండా.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ ఆడించాలి. ఇటీవల జరిగిన టెస్టు సిరీస్‌లో ఏకంగా 187 ఓవర్లు వేశాడు. ఏమాత్రం ఇబ్బందిపడకుండా అన్ని టెస్టులూ ఆడేశాడు" అని రైనా వ్యాఖ్యానించాడు.

# ఒలింపిక్స్‌లో కష్టమే కానీ.. ప్రయత్నిస్తా

**స్టీవ్ స్మిత్**



లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్ 2028లో పాల్గొనే ఆస్ట్రేలియా టీ20 జట్టులో తాను చోటు దక్కించుకోవడం చాలా కష్టమని స్టీవ్ స్మిత్ అంటున్నాడు. కానీ, ప్రయత్నిస్తానని పేర్కొన్నాడు. దాదాపు 128 సంవత్సరాల తర్వాత తిరిగి ఒలింపిక్స్‌లో క్రికెట్ స్థానం సంపాదించుకోనుంది. ఒలింపిక్స్‌లో చివరిసారి 1900లో క్రికెట్ మ్యాచ్ జరిగింది. గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే అప్పుడు పోటీ పడ్డాయి. తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు లాస్‌ఏంజెలెస్ వేదికగా టీ20 ఫార్మాట్లో క్రికెట్ పోటీలు జరగనున్నాయి. ఆ సమయానికి స్మిత్ వయసు 39 సంవత్సరాలకు చేరుకుంటుంది. '2028 ఒలింపిక్స్ జట్టులో నాకు స్థానం సంపాదించుకోవాలనుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ టీ20 జట్టు అద్భుతంగా ఆడుతోంది. ఈ నేపథ్యంలో నాకు స్థానం దక్కడం అంత తేలిక కాదు. అయినా నేను ప్రయత్నిస్తూనే ఉంటా. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు' అని స్మిత్ అన్నాడు. ఈ సందర్భంగా స్మిత్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. 'నేను పిల్లాడిగా ఉన్నప్పటి నుంచి చాలా ఒలింపిక్స్ చూశాను. ఆస్ట్రేలియన్ అథ్లెట్లు పోటీ పడుతుంటే వీక్షించడం నాకు బాగా నచ్చేది. క్రికెట్ కూడా ఒలింపిక్స్‌లో భాగం కానుందని తెలిసి.. నేను చాలా ఆనందించాను' అని అతడు వివరించాడు. అలాగే వరల్డ్ కప్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్, యాషెస్ సిరీస్‌లో తన ప్రాతినిధ్యం గురించి స్టీవ్‌స్మిత్ మాట్లాడాడు. 'నేను చాలా వరల్డ్ కప్‌లు ఆడాను. అలాగే యాషెస్, బోర్డర్ గావస్కర్ ట్రోఫీల్లో పాల్గొన్నా. ప్రపంచ యవనికపై దేశం తరఫున ఆడటం బాగుంటుంది. ఒలింపిక్స్ అనేది మరో అవకాశం. దానిలో భాగం కావాలని నాకూ ఉంది. అయినా దానికి ఇంకా చాలా సమయం ఉంది. ఏం జరుగుతుందో చూద్దాం' అని స్మిత్ అన్నాడు. కొన్ని నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమ్‌ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో స్టీవ్ స్మిత్ వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు టెస్ట్, టీ 20 ఫార్మాట్లో మాత్రమే కొనసాగుతున్నాడు. చివరిసారిగా ఆస్ట్రేలియా తరఫున ఫిబ్రవరి 2024లో టీ20 మ్యాచ్‌లో పాల్గొన్నాడు. 2026లో భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ టోర్నీలో స్మిత్ భాగమవుతాడో.. లేదో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి.

# అందుబాటులోకి ఫాస్టాగ్ వార్షిక పాస్..

జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించే వాణిజ్యేతర వాహనదారుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 3 వేల వార్షిక టోల్‌పాస్ అమల్లోకి వచ్చింది. రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌లో ఈ పాస్‌ను యాక్టివేట్ చేసుకొనేందుకు ఓ లింక్‌ను రవాణాశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), రహదారి రవాణా, హైవే మంత్రిత్వశాఖ వెబ్‌సైట్లలో కూడా ఈ లింక్ కనిపిస్తోంది. కార్లు, జీపులు, వ్యాన్‌లు తదితర వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే ఈ పాస్ వర్తిస్తుంది. దీంతో ఇక టోల్ చెల్లింపులకు ఫాస్టాగ్ కార్డులు పదేపదే రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం లేదు.

**ఒకసారి రీఛార్జితో 200 ట్రిప్పులు**


రూ. 3 వేలతో ఫాస్టాగ్ టోల్‌పాస్ తీసుకునే కార్లు, జీపులు, వ్యాన్ల యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు జాతీయ రహదారులపై ప్రయాణించవచ్చు. నూతన విధానం వ్యక్తిగత కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే వర్తిస్తుంది. వాణిజ్య వాహనాలకు చెల్లుబాటు కాదు. 200 ట్రిప్పులు పూర్తయ్యాక మళ్లీ రూ. 3వేలతో యాక్టివేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఏడాదిలో ఎన్ని సార్లైనా చేసుకోవచ్చు. ఇప్పటికే ఫాస్టాగ్ ఉన్నవారు మళ్లీ కొత్త ఫాస్టాగ్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. పాత ఫాస్టాగ్‌తోనే టోల్‌పాస్




యాక్టివేట్ చేసుకోవచ్చు.

**యాక్టివేషన్ ఎలా?**

- ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- NHAI, morth వెబ్‌సైట్లలో కూడా లింక్ అందుబాటులో ఉంటుంది.
- మొబైల్ నంబర్, వాహన నంబర్, ఫాస్టాగ్ వివరాలు ఎంటర్ చేసి లాగిన్ కావాలి.
- పేమెంట్ గేట్‌వే ద్వారా రూ. 3వేలు చెల్లించాలి. అనంతరం రెండు గంటల్లో పాస్ యాక్టివేట్ అవుతుంది. మొబైల్‌కు ఎస్సెమ్మెస్ కూడా వస్తుంది.



# ప్లాట్‌ఫాం ఫీజు పెంచిన స్విగ్గీ..

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫాం స్విగ్గీ ప్రతి ఆర్డర్‌పై వసూలు చేసే ప్లాట్‌ఫాం ఫీజు పెంచింది. ఇదివరకు రూ. 12 వసూలు చేస్తుండగా.. ఆ మొత్తాన్ని ఇప్పుడు రూ. 14 చేసింది. పండగ సీజన్‌లో ఆర్డర్ల సంఖ్య భారీగా పెరగడంతో డెలివరీ బృందానికి ఎక్కువ చెల్లింపులు చేయాల్సి రావడం, ఆపరేటింగ్ ఖర్చులు పెరగడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎక్కువ డిమాండ్ ఉన్న సమయాల్లో మాత్రమే ఈ ఫీజును అమలు చేసి, తర్వాత మళ్లీ పాత రేటును వసూలు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. స్విగ్గీ యూనిట్ ఎకనామిక్స్‌ను మెరుగుపరిచేందుకు 2023 ఏప్రిల్ నుంచే ప్లాట్‌ఫాం ఫీజు వసూలు చేయడం ప్రారంభించింది. అప్పటి నుంచి ఈ ఫీజును క్రమంగా పెంచుతూ వస్తోంది. అయినప్పటికీ ఆర్డర్ వాల్యూమ్‌పై ఎటువంటి ప్రతికూల ప్రభావం కనిపించలేదని ఆ కంపెనీ చెబుతోంది. వినియోగదారులకు రూ. 2 పెంపు పెద్దగా భారం అనిపించకపోయినా.. ప్రతిరోజూ లక్షల ఆర్డర్లను సప్లై చేసే స్విగ్గీకి మాత్రం ఇది గణనీయమైన అదనపు ఆదాయాన్ని సమకూర్చనుంది.




# రోజుకు 20 లక్షల పీపాల రష్యా చమురు భారత్‌కు..

ట్రంప్ తాటాకు చప్పుళ్లకు భారత్ ఏమాత్రం బెదరలేదు. ఆగస్టులో కూడా రోజుకు 20 బ్యారెళ్ల చొప్పున రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. దేశంలోని రిఫైనరీలు ఆర్థిక వెసులుబాటుకే మొగ్గు చూపుతున్నాయి. మన దేశం రోజుకు 52 లక్షల పీపాల చమురు కొనుగోలు చేస్తుంది. దీనిలో 38 శాతం రష్యా నుంచే వస్తోంది. ఈ విషయాన్ని డేటా విశ్లేషణ సంస్థ కెప్లెర్ వెల్లడించింది. వాస్తవానికి జులైలో రష్యా నుంచి వచ్చే చమురు రోజుకు 16 లక్షల పీపాలే ఉంది. ఆగస్టులో ఇరాక్, సౌదీ నుంచి దిగుమతి అయ్యే చమురు తగ్గించుకోవడంతో.. ఆ మేరకు రష్యా నుంచి దిగుమతులు పెరిగాయి. ఇక అమెరికా నుంచి రోజుకు 2,64,000 బ్యారెళ్లు మాత్రమే దిగుమతి చేసుకొంటున్నాం. "ట్రంప్ కార్యవర్గం జులై చివర్లో భారీ టారిఫ్‌లు, పెనాల్టీలు విధించినా.. రష్యా నుంచి చమురు దిగుమతులు బలంగానే ఉన్నాయి. కానీ, వీటిల్లో ప్రస్తుతం స్థిరత్వం కనిపిస్తోంది. ఈ ఆర్డర్లు జూన్, జులై మొదటి వారంలో పెట్టినవి" అని కెప్లెర్ పరిశోధకుడు సుమిత్ వెల్లడించారు. టారిఫ్‌ల కారణంగా చెల్లింపుల్లో సమస్యలు, షిప్‌మెంట్‌లో ఇబ్బందులు, పాలసీ మార్పులు వంటి వాటి ప్రభావం సెప్టెంబర్, అక్టోబర్‌లో కనిపిస్తాయన్నారు. ప్రస్తుతానికి చమురు దిగుమతులు తగ్గించుకోవాలని ప్రభుత్వం నుంచి ఎటువంటి మార్గదర్శకాలు లేవన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛైర్మన్ అర్వీందర్ సింగ్ ఇటీవల మాట్లాడుతూ.. ట్రంప్ నిర్ణయం తర్వాత మాస్కో నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి సూచనలు రాలేదన్నారు. ఈ క్రమంలో తాము కొనుగోళ్ల పెంపు లేదా తగ్గింపునకు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఏప్రిల్-జూన్‌లో ఐవోసీ ప్రాసెస్ చేసే చమురులో రష్యా నుంచి వచ్చేదాని వాటా 22శాతం ఉంది. బీపీసీఎల్ మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించుకొన్నట్లు ఆ సంస్థ ఫైనాన్స్ విభాగం డైరెక్టర్ రామకృష్ణ గుప్తా వెల్లడించారు. డిస్కౌంట్ తగ్గిన కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ మొత్తం చమురు 30-35శాతం వరకు మాస్కో నుంచి వచ్చేలా చూసుకొంటామన్నారు. ప్రపంచంలో చమురు అత్యధికంగా వాడే దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. పశ్చిమ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించగానే.. న్యూదిల్లీ వెంటనే రంగంలోకి దిగింది. రష్యా నుంచి అత్యధికంగా కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. యుద్ధానికి ముందు ఆ దేశ చమురు వాటా భారత్‌లో 0.2శాతమే.. కానీ, ఆ తర్వాత అది 35-40శాతానికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్ చమురుతో పోలిస్తే.. 40 డాలర్లు చౌకగా లభించేది. ఇప్పుడు ఆ డిస్కౌంట్ 1.5 డాలర్లకు మాత్రమే పరిమితమైంది. తాజా పరిణామాల నేపథ్యంలో భారత్ అమెరికా, పశ్చిమాఫ్రికా, లాటిన్ అమెరికా మార్కెట్లను కూడా ఓ ఆప్షన్‌గా పరిశీలిస్తోంది.

రాజముద్ర
www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక



# 'కూలీ' రికార్డు..

## ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంతంటే?

రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన 'కూలీ' సినిమా రికార్డు నెలకొల్పింది. విడుదల రోజు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తమిళ్ మూవీగా నిలిచింది. బాక్సాఫీసు ముందుకు గురువారం వచ్చిన ఈ సినిమా రూ.151o కోట్లు (గ్రాస్) కలెక్ట్ చేసింది. నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సోషల్ మీడియా వేదికగా వివరాలు వెల్లడించింది. 'లియో'ను అధిగమించిన 'కూలీ' ఫస్ట్ డే అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ్ సినిమాగా ఇప్పటి వరకూ 'లియో' ఉంది. తొలి రోజు దాదాపు రూ.140 కోట్లకుపైగా కలెక్ట్ చేసింది. ఈ రెండు చిత్రాలను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 'లియో' తర్వాత 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (రూ.100o కోట్లు), '2.0' (రూ.100 కోట్లు) ఉన్నాయి. లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్‌సీయూ)తో ప్రేక్షకుల్లో ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్న లోకేశ్.. రజనీకాంత్‌తో 'కూలీ'ని ప్రకటించిన క్షణం నుంచే ఆసక్తి నెలకొంది. నాన్ ఎల్‌సీయూ మూవీగా రూపొందిన ఈ చిత్రంలో నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్ తదితరులు యాక్ట్ చేయడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఆ ప్రభావం అడ్వాన్స్ బుకింగ్స్‌పై స్పష్టంగా కనిపించింది. ఓవర్సీస్‌లో.. ప్రీ బుకింగ్స్‌లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తమిళ్ మూవీగానూ రికార్డు నెలకొల్పింది.

# వెంకటేశ్ కొత్త సినిమా ప్రారంభం..

అగ్ర కథానాయకుడు వెంకటేశ్ ఈ ఏడాది ప్రారంభంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇప్పుడాయన అదే జోష్‌తో మరో సినిమాను ప్రారంభించారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటించనున్నారు. నేడు షూటింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా కొబ్బరికాయ కొట్టారు. వెంకటేశ్ 77వ చిత్రంగా ఇది రానుంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని తెలిపిన వెంకటేశ్ ఈ మూవీ తనకెంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఇద్దరూ రెండు సినిమాలకు వర్క్ చేశారు. వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి'లకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేశారు. ఇప్పుడు ఆయన దర్శకత్వంలోనే వెంకీ నటిస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. వచ్చే ఏడాది వేసవికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇక దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న చిత్రంలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం -3'తో మరోసారి





## కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2

రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార్ 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.

# హరిహర వీరమల్లుకు నష్టాల దెబ్బ

## జీఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన



పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది. విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు- చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం.. సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటువంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు- వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయినా కూడా ఈ సినిమా అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్టీ భారం కూడా నిర్మాతపై పడితే అది ఇంకా కష్టంగా మారే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే హరిహర వీరమల్లు డిజాస్టర్‌తో సగం కుంగిపోయిన నిర్మాత రత్నం జీఎస్టీ విషయంలో ఎలా స్పందిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.



గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ వైరలవుతోన్న తన పాత వీడియోపై మృణాల్ ఠాకూర్ ఎట్టకేలకు స్పందించారు. ఆ వీడియోలో బిపాసా బసును ఉద్దేశించి తాను చేసిన కామెంట్స్ విమర్శలకు దారితీయడంతో తాజాగా పోస్ట్ పెట్టారు. తాను టీనేజ్‌లో ఉన్నప్పుడు ఆ కామెంట్స్ చేసినట్లు తెలిపారు. "19 ఏళ్ల వయసులో తెలివి తక్కువగా మాట్లాడాను. అందంపై సరదాగా చేసిన వ్యాఖ్యలు. అవి ఇంతమందిని బాధిస్తాయని నాకు అప్పుడు అర్థం కాలేదు. అలా మాట్లాడినందుకు తీవ్రంగా చింతిస్తున్నాను. ఎవరినీ అవమానించాలని అలా మాట్లాడలేదు. అది ఎన్నోఏళ్ల క్రితం సరదాగా సాగిన ఓ ఇంటర్వ్యూ. ఇంతదూరం వస్తుందని అనుకోలేదు. నేను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని ఇప్పుడు అనుకుంటున్నాను. ఏళ్లు గడిచేకొద్దీ

# ఆ వీడియోపై మౌనం వీడిన మృణాల్..

## క్షమాపణలు చెబుతూ పోస్ట్

అందానికి అసలైన నిర్వచనం నాకు అర్థమైంది. అది ఎంతో విలువైనది. మనసుతో చూస్తే ప్రతి దానిలోనూ సౌందర్యం ఉంటుంది" అని ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. అసలేం జరిగిందంటే.. గతంలో ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను బిపాసా బసు కంటే చాలా అందంగా ఉంటానని చెప్పారు. ఆమె కండలు తిరిగిన పురుషుడిలా కనిపిస్తారని అన్నారు. ఆమెతో పోలిస్తే తాను ఎన్నో రెట్లు అందగత్తెనని కామెంట్ చేశారు. ఇది వైరల్ కావడంతో పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు మృణాల్ మాటలను తప్పుపట్టారు. బిపాసా కూడా పరోక్షంగా ఆమెకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మహిళలంతా ఎంతో బలంగా, దృఢంగా ఉండాలని సూచించారు. అప్పుడే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అమ్మాయిలు శారీరకంగా బలంగా కనిపించకూడదు అనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రావాలంటూ పోస్ట్ పెట్టారు. దీంతో మృణాల్ తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు.




# ఓటిటిలోకి వచ్చేస్తున్న సార్ మేడమ్

విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. దీన్ని తెలుగులో 'సార్ మేడమ్' పేరుతో విడుదల చేశారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు. కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపుల్లోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్ద వాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య – రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా అన్నది చిత్ర కథ.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com